

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు 8

# అంతా అయోమయం..
# గందరగోళం..

- ఎవరు ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారో తెలియక తలలు పట్టుకుంటున్న ఓటర్లు
- పార్టీల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ స్థానికంగా సర్దుబాటు చేసుకుంటున్న లీడర్లు
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి ■ మొదటి విడత ప్రచారాల జోరు
- ప్రహసనంగా మారిన పంచాయతీ ఎన్నికలు





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రధానపార్టీలతో పాటు స్వతంత్రులకు స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రహసనంగా మారాయి. పంచాయతీ ఎన్నికలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారో అర్థం కాక జనం తలలు పట్టుకుంటున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలను విభజించి చిన్నచిన్న పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాలలో ఉన్న వారు సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఒక్కో పార్టీ నుంచి ముగ్గురు నలుగురు ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఒకవేళ పార్టీలు తమను ఎంపీగా చేయకపోతే స్వతంత్రంగా పోటీ చేసేందుకు వెనకాడటం లేదు. ఈ ఎన్నికలు పార్టీల గుర్తు లేకుండా స్వతంత్ర గుర్తులు ఉండడంతో అంతా గందరగోళం...... అయోమయం పరిస్థితి నెలకొంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్ తేదీ వరకు గడువు తక్కువగా ఉండడంతో ఆయా గ్రామాలలో బాగా మేఘాల మీద గ్రామపంచాయతీల వద్ద పోటీదారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ఒకవేళ తాము ఉన్న పార్టీ నుంచి ప్రాతినిధ్యం ఇచ్చే అవకాశం లేనట్లయితే వెంటనే పక్క పార్టీ ప్రధాన నాయకులతో బేరసారాలు ఆడుతున్నారు. గ్రామ పరిపాలన అంటే వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేస్తారని ఓ మంచి వ్యక్తిని నిలబెట్టడం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు ముందస్తుగా అయితే సమయం లేకపోవడంతో సర్పంచ్, వార్డు మెంబర్లను నామినేషన్లు దాఖలు చేయించి మొదటి విడతకు గురువారం నుండి ప్రచారాన్ని మొదలుపెట్టారు. నల్గొండ జిల్లాలో మొదటి విడత లెక్క తేల్చింది. 20 గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొన్ని గ్రామాలలో వేలం ద్వారా, మరికొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధికి నిధులు వెచ్చిస్తామని చెప్పి, గ్రామస్తులను ఒప్పించడంతో అక్కడ ఏకగ్రీవాలయ్యాయి. బుధవారం నాడే అభ్యర్థుల గుర్తులు కేటాయించగా దీంతో గురువారం ఉదయం నుండి పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. మొదటి విడతలో నల్లగొండ, చండూర్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 14 మండలాలకు చెందిన 318 గ్రామాల్లో మొదటి విడత ఎన్నికలు జరుగుతుండగా వీటిలో 20 గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగుతుంది. మండల స్థాయి నేతలకు గెలుపు ఓటముల బాధ్యతలు అప్పగించడంతో వారు కూడా అడ్డదారులు తొక్కుతున్నారు. అభ్యర్థి ఎవరైనా గెలుపు గుర్రం అయితే చాలు ఇప్పటివరకు తమ పార్టీ కండువా కప్పి తమ అభ్యర్థిగా బరిలోకి దించుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఒక పార్టీలో ఉంటూ సర్పంచ్ ఎన్నికలు ప్రకటించగానే వెంటనే పార్టీలు మారిపోయి (మిగతా వార్త 2వ పేజీలో)

## ఎన్నికల నిబంధన అమలును పక్కాగా అమలు చేయాలి



### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు,సాధారణ పరిశీలకులు గౌతమి,సమక్షంలో నిర్వహించారు. గురువారం వీ.సీ హాల్‌లో ఎన్నికలసంఘం నిబం ధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, సాధారణ పరిశీలకులు నిశితంగా పరిశీలించారు. జిల్లా లోని ఒక్కో మండలం వారీగా ఆలేరు, ఆత్మకూరు, బొమ్మల రామారం, రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటా యించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 153 గ్రామ పంచా యతీల సర్పంచ్, 1286 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికా రులు 1441, ఓ.పీ.ఓలు 1500 పోలింగ్ కోసం ర్యాండమై జేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీపీఓ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ ఎ డి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించకుంటే చర్యలు తప్పవు : డీఎస్పీ ప్రసన్న కుమార్




**తుంగతుర్తి మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలనేపథ్యంలో పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి ఎన్నికల ప్రవర్తన విధానాలు గుర్తిరిగి తప్పక పాటించాలని సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్న కుమార్ అన్నారు,గురువారం మండల కేంద్రంలోని సిరిఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన విధానాలు) పై పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రచారం సమయంలో అనుమతుల మేరకే మైక్ సెట్లు, వాహనాలు ఉపయోగించాలని, సోషల్ మీడియాలోకూడా ఉద్రిక్తత కలిగించే పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. పర్మిషన్ కోసం స్థానికంగా ఉన్న తాసిల్దార్ సంప్రదించాలని అన్నారు, సోషల్ మీడియా పై పోలీసుల నిగా ఉంటుందని అసభ్యకరమైన విద్వేషకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుంద న్నారు, జిల్లాలో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉందని అన్నారు, పోటీ చేసే అభ్యర్థి నిర్దిష్టనమూనాలతో రోజువారి ఎన్నికల వ్యయాన్ని తెలిపే రికార్డును తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపల పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తన మొత్తం ఎన్నికల ఖర్చుల వివరాలను స్థానిక ఎంపీడీవోకి సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషుకుమార్, సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు వివిధ గ్రామాలలో పోటీచేసే సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 22న కర్ల రాజేష్ సంస్మరణ సభ

## సిఐ, ఎస్సై ల పై కేసు నమోదు చేసే వరకు ఉద్యమం.

**కోదాడ, మేజర్ న్యూస్:** తన కుమారుడి చావుకు కారకులైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐల చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ మృతుడు కర్ల రాజేష్ తల్లి కర్ల లలితమ్మ లిఖితపూర్వకంగా రెండు సార్లు పిర్యాదు చేసిన నేటికీ కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, బారాస టౌన్ అధ్యక్షులు షేక్ నయిం , బిజెపి నాయకులు జనార్దన్ రావు , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రవి కుమార్ , మాల మహానాడు అధ్యక్షురాలు బాగ్యమ్మ , ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మరియు వివిధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు.బుధవారం కోదాడ పట్టణంలోని ఏ ఆర్ ఏ ఆర్ గార్డెన్ లో కర్ల రాజేష్ మృతికి కారకులైన వారిపై హత్య మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఏపురి రాజు మాదిగ ఆద్వర్యంలో కుల సంఘాలు మరియు రాజకీయ పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించి రాజేష్ ను చిత్రహింసలకు గురిచేసి అతని మరణానికి కారకులయ్యారని అన్నారు. ఏ ఫిర్యాదు లేకుండా , ఏ కేసు స్వీకరించకుండానే కర్ల రాజేష్ ను చిలుకూరు పోలీసులు చట్టవిరుద్ధంగా నవంబర్ 4వ తేదిన అదుపులోకి తీసుకు



న్నారు. చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం రాజేశ్ ను అక్రమంగా 5 రోజుల పాటు పోలీస్ స్టేషన్లలో అక్రమంగా నిర్బంధిం చి తీవ్రంగా చిత్రహింసలకు గురి చేసి అమానవీయంగా ప్రవర్తించిన ఎస్ఐ ,సిఐల మీద తక్షణమే మర్డర్ కేసు అలాగే ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిద్దరిపై కేసు నమోదు చేసే వరకు ఉద్యమం ఆగదు అన్నారు. ఇందుకోసం ఈనెల 22న కోదాడలో పెద్ద ఎత్తున కర్ల రాజేష్ సంస్కరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభ కు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమ శ్రీనివాసరావు కార్ల సుందర్ బాబు పాల్గొన్నారు.

## అంతా అయోమయం..గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

కండువాలు మార్చి అప్పటివరకు తిట్టిన పార్టీని పొగుడుతూ ప్రచారం చేస్తుండడంతో ప్రజలు విస్తూ పోతున్నారు విస్తూ పోతున్నారు. సిద్ధాంతాలు, ఎవరు, విధివిధానాలకు తిలోదకాలు ఇచ్చి ఓ విధంగా స్థానిక సంస్థలను ప్రహసనంగా మార్చారు. మరికొన్నిచోట్ల కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ స్థానిక నేతలు లోపాయిగారి ఒప్పందాలు కుదురుచుకుంటూ పంచాయతీలను పంచు కున్నారు. ముఖ్యంగా యువత ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున ముందుకు రావడం, రాజకీయాలపై అవగాహన పెంచుకోవడం హర్షించదగ్గ పరిణామంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామస్థాయిలో రాజకీయాలపై చైతన్యం పెరగడం, సోషల్ మీడియాలో పంచాయతీ ఎన్నికలపై చర్చలు సర్వసాధారణంగా మారాయి. ఏదేమైనా ఈసారి పంచాయతీ ఎన్నికలు గత ఎన్నికలకు భిన్నంగా సాగుతున్నాయని చెప్పాలి. ఎవరు గెలిచిన తమ పార్టీ వారే గెలిచారని ప్రధాన పార్టీలు ప్రకటించుకునే అవకాశం ఉంది. దీంతో అంతా గందరగోళం అయోమయంగా మారాయి.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

**చింతపల్లి ,మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు సాగుతున్నాయి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చింతపల్లి మండలం ధైర్యపురి తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుంది అని ఆయన తెలిపారు.ప్రతి గ్రామపం చాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ . ఒకప్పుడు కరువు, వలసలకు నిలయమైన నేడు దేశానికి ఆదర్శంగా, రోల్ మోడల్గా తీర్చిదిద్దింది కేసీఆర్ గారే. ఆ అభివృద్ధిని కాపాడుకోవాలనీ అన్నారు. భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ గారితోనే సాధ్య మవుతుంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్ని కల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు అని, 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,మాజీ సర్పంచ్ బిచ్య నాయక్, బాల్ సింగ్,చందర్,పాల్గొన్నారు.

## టీఎస్‌డబ్ల్యూ గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ హనుమంతరావు గురువారం ఆలేరు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాలను సందర్శించారు.విద్యార్థులు ప్రద ర్శించిన స్వీయరక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్శనలో భాగంగా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షల కు సంబంధించిన సూచనలను అందిం చారు.బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 100% సాధించేలా కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.మీ జీవితాల్లో వెలుగును మేము చూడాలి,మీరు ఉన్నతస్థాయికి ఎదగాలి అని కలెక్టర్ గారు విద్యార్థులను ప్రేరేపించారు. వసతి,ఆహారం,విద్యా కార్యక్రమాల నాణ్యతపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.హాస్టల్ గదులు,తరగతి గదులు,పాఠశాల ఆవరణను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు.ఈ సందర్శనలో ఆలేరు ఎమ్మార్వో ఆంజనేయులు,ఆర్ఐఓ,జోనల్ ఆఫీసర్,ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని జేఎం ఫంక్షన్ హాల్ లో రెండవ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా మండలంలో 33 గ్రామపంచాయతీ లలో ఎలక్షన్లో పోటీ చేయు సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అడ్వైజర్ శ్రీనివాస్ పోటీ చేసే అభ్యర్థులకు మార్గ నిర్దేశం చేశారు.పోటీల్లో చేసే ఖర్చుల వివరాలపై క్లుప్తంగా వివరించారు. అభ్యర్థులు పెట్టవలసిన ఖర్చు విషయాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు .అభ్యర్థులు అడిగిన సందేహాలకు సమాధానం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, మండల ఎలక్షన్స్ ఎక్స్పెండిచర్ అడ్వైజర్ వేణు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, అభ్యర్థులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బేతవోలు లో పోటీలో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు





**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బేతవోలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎవరనేది మండలంలో చర్చనీయంశ నియగా మారింది. కాంగ్రెస్ పార్టీ తరఫున వనపర్తి రామారావు, వట్టికూటి నాగయ్య, ఇద్దరూ నామినేషన్ వేశారు. అయితే, వీరిద్దరూ నామినే షన్ ఉపసంహరణకు నిరాకరించటం బేతావోలులో గందరగోళానికి దారితీ సింది. ఈ ఇద్దరి మధ్య ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, సయోధ్య కుది రించి, ఒకరిని బరిలో ఉంచుతారా లేదా అని గ్రామస్తుల్లో ఉత్కంఠ మొదలైంది.

## మహా అన్న ప్రసాదం వితరణ



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల పౌర్ణమి అమావాస్య రోజులను పురస్కరించుకొని స్వామివారి అన్న మహా ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. అందులో భాగంగా గురువారం పౌర్ణమి రోజున పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు దేవస్థానము అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత చార్యులచే నిర్వహించి. అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వ హించినట్లు స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమం ఫౌండర్ గడగోజు సత్య నారాయణ చారి భక్తులని ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారి అన్న ప్రసాదం భక్తులని ఉద్దేశించికార్యక్రమానికి సహకరించిన దాత గడగోజు కోటయ్య చారి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదముల వారివీరు మునుకుట్ల గ్రామం కట్టంగూర్ మండలం వాస్తవ్యులు. భక్తులుఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసిన భక్తులందరికీ ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు.

# చిర్రగూడూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:** చిర్రగూడూర్ గ్రామ సర్పంచ్ గా ఒకసారిఅవకాశంఇస్తే గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిత్తలూరి సోమనారాయణ మాట్లాడుతూ నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ బీఫామ్ ఇచ్చి నాకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే చిర్రగూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార ్యకర్తలు అందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాను అన్నారు. గత 50 సంవత్సరాల నుండి గ్రామంలోనే ఉండి గ్రామ సమస్యలపై పూర్తిగా నాకు అవగాహన ఉన్నది నన్ను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు ప్రజల సమస్యల గత ఐదు సంవత్సరాలు బిక్కేరు వాగు నుండి ఇసుకను అమ్ముకున్నారే తప్ప గ్రామాన్ని డెవలప్ చేయలేక వెనకబడిపోయిందని అన్నారు. ఈసారి సర్పంచ్ గా అవ కాశం ఇస్తే సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొ న్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ



ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు. మాజీ వార్డ్ మెంబర్ మందుల సోమన్న. చిత్తలూరి కృష్ణ.చిత్తలూరి వెంకటయ్య. మాజీ వార్డ్ మెంబర్ పత్రేపాటి రాములు. శీల మల్లయ్య. ముద్రబోయిన నాగన్న. చిత్తలూరి సైదులు. పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ లకు అవార్డుల పంట



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** నేరేడుచర్ల వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో గురువారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామంలోని అంగన్వాడి స్కూల్ చిన్న పిల్లలకి చైర్స్ బహుకరించారు. నవంబర్ 30న జరిగిన డిస్కాన్ ప్రోగ్రాం లో నేరేడుచర్ల డిస్టిక్ ఇన్చార్జెస్ వాసవి, వనిత క్లబ్ సభ్యులు వారికి అవార్డుల పంట, డిస్కానికి సహకరించిన సభ్యులకు బహుమతులను అందజే శారు.కాశి అన్నపూర్ణ విద్య సంకల్ప కేసీజీఫ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ ఇన్చార్జులు కంది బండ శ్రీనివాసరావు,రాచకొండ శ్రీనివాసరావు,వీరవెల్లి శ్రీలత, కంది బండ వాసంతి, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణ జ్యోతి, వాసవి కార్యదర్శి వాసు లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్ రెడ్డి, జిలకర రామస్వామి, కర్రీ సూరిబాబు, ఎస్ కే యూసుఫ్,సరికొప్పుల నాగేశ్వరరావు, ఉప్పల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి నాగరాజు గౌడ్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** వట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొంపల్లి నాగరాజు గౌడ్ నేడు మునుగోడు మాజీ ఏమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నివాసంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. తనను పార్టీ గుర్తించి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి నాగరాజ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ మెందు మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, యువ నాయకులు మల్గిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, నాయకులు దేరెడ్డి యాదగిరి రెడ్డి, అయ్యన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం



**మోత్కూర్,మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని మునిస్పల్ కమీషనర్ కె సతీష్ కుమార్ అన్నారు. గురువారం రోశయ్య 4వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమీషనర్ సతీష్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, వార్డు అధికారులు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం వారికి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతమని, 45 రోజులపాటు కఠోర దీక్షను అయ్యప్ప స్వామి కోసం చేయడం ఎంతో పుణ్యం అని వారున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రెండో రోజు 74 నామినేషన్లు దాఖలు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**మోత్కూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలకు సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికకు గురువారం రెండవ రోజు మూడు క్లస్టర్ లో కలిపి 74 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు.మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు 14, 88వార్డు సభ్యుల స్థానాలకు 60 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అనాజిపురం క్లస్టర్ పరిధిలో సర్పంచ్ స్థానానికి 3, వార్డు సభ్యులకు 8, దత్తప్పగూడెం సర్పంచ్ స్థానానికి 3, వార్డు సభ్యులకు 10, పొడిచేడు లో సర్పంచుకు, వార్డు సభ్యులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. పాటిమట్ల క్లస్టర్ పరిధిలో పాటిమట్ల సర్పంచు స్థానానికి 1, వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు కాలేదు. సదర్శాపురం వార్డు సభ్యులకు 5, దాచారం సర్పంచు స్థానానికి 2, వార్డు సభ్యులకు 5 నామినేషన్లు, ముషిపట్ల క్లస్టర్ పరిధిలో ముషిపట్ల సర్పంచ్ అభ్యర్థులకు 1, వార్డు సభ్యులకు 4, రాగి బావి సర్పంచ్ అభ్యర్థులకు నిల్, వార్డు సభ్యులకు 3, పనకబండ సర్పంచ్ స్థానానికి 1, వార్డు సభ్యులకు 19, పాలడుగు సర్పంచ్ స్థానాలకు 3, వార్డ్ స్థానాలకు 6 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**గుండాల, మేజర్ న్యూస్:** గుండాల మండల కేంద్రంలోని విశ్వవాణి చర్చి నందు గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాస్టర్స్ మాట్లాడుతూ సంఘాస్తులకు గ్రామస్థులకు క్రీస్తు సందేశాలను ఆశీర్వదా వచనలను ప్రసంగించడం జరిగింది. మండల కేంద్రంలోని రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేసినటువంటి కాంతారావు కుటుంబం సెమీ క్రిస్మస్ సందర్భంగా సంఘ సభ్యులకు పేదలకు వృద్ధులకు క్రిస్మస్ కానుకలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెంకటయ్య, అనిల్ బాబు, భాస్కర్, సురేష్.సంఘ విశ్వాసులు బొజ్జగాని. శారదా, రాజకుమార్, ప్రభాకర్, ధార. సతీష్,రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట టౌన్ సర్కిల్ పరిధిలో స్థానిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని యాదగిరిగుట్ట సిఐ భాస్కర్ తెలిపారు. గురువారం యాదగిరిగుట్ట టౌన్ సర్కిల్ పరిధిలోని మల్లాపురం వద్ద వాహనాల తనిఖీలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున రహదారిపై మోహరించి అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ భాస్కర్ మాటాడుతూ వాహనాలలో పెద్ద ఎత్తున డబ్బులు తరలిస్తే వాటికి లెక్కలు చూపాల్సి ఉంటుందని అన్నారు. 50 వేలకు మించి డబ్బులు తరలించేవారు వాటికి పకడ్బందీగా పూర్తిస్థాయిలో లెక్కలు చూపెట్టాలని లేకపోతే ఆ డబ్బులను సీజ్ చేస్తామని అన్నారు. అదేవిధంగా వాహనాలలో ఏవైనా వస్తువులను తరలించిన తమకు ఎలాంటి సమాచారం వచ్చిన పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తామని అన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రస్తుతం పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలు పూర్తిస్థాయిలో ప్రశాంతంగా జరిగేలా తాము దృష్టి పెట్టామని అన్నారు. ఓటింగ్ జరిగే నాటికి పెద్ద ఎత్తున మరింత గా పోలీసు బలగాలను మోహరిస్తామని అన్నారు. ప్రధానంగా కొన్ని గ్రామాలపై కూడా దృష్టి పెట్టామని అన్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మల్లాపురం, తుర్కపల్లి రహదారిపై టౌన్ సిఐ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. అభ్యర్థుల ప్రచార రజాలకు అనుమతి ఉందా లేదా అనే విషయాలను ఆరా తీశారు. టౌన్ సర్కిల్ పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశీర్వదించి.. గెలిపించండి..



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొండపాకని గూడెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ పోటీ చేస్తున్నాను. నా యొక్క గుర్తు ఉంగరం, కొండపాక నీగూడెం గ్రామ ప్రజలందరూ నేను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తించి, నాపై నమ్మకంతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**

మాసాయిపేట గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికను రూపొందించుకున్నామని అన్నారు. ప్రజలు తమను గెలిపిస్తే గ్రామంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఉచితంగా తాగునీటి సదుపాయాన్ని కల్పిస్తామని అన్నారు. తాము ఇప్పటివరకు అనేకమందికి పేదింటి ఆడబిడ్డలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించామని గ్రామంలో ఎవరైనా చనిపోతే వీరికి కూడా 5000 నుండి 10000 వరకు ఆర్థిక సహాయం అందించామని అన్నారు. ఎవరికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాము వీరిని పూర్తిస్థాయిలో ఆదుకుంటున్నామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అభివృద్ధి పనులు ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఏర్పాటు చేయించామని తెలిపారు. గతంలో తాము వార్డు మెంబర్గా ఐదు సంవత్సరాల పాటు తమ వార్డు పరిధిలోని ప్రజలకు మాసాయిపేట గ్రామ ప్రజలకు ఎంతగానో సేవలు అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులు పెద్ద ఎత్తున అర్హులైన వారికి ఇప్పించమని అన్నారు. గ్రామంలో గ్రంథాలయం యువతకు తగిన విధంగా సహాయపడే విధంగా అనేక రకాల కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తాము ఎక్కడికి వెళ్లినా ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు తమ సొంత ఇంటి బిడ్డల ఆదరిస్తున్నారని అన్నారు. మాసాయిపేట గ్రామ ప్రజలు తమను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలందరికీ మద్దతుతో అన్ని



వర్గాల ప్రజల సహకారంతో తమ విజయం సాధించడం ఖాయమని అన్నారు. ప్రజలందరూ పార్టీలకు వర్గాలకు అతీతంగా తమకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. తాము గెలిచిన తర్వాత మాసాయిపేటను జిల్లాలోని పెద్ద ఎత్తున అభివృద్ధి పరుస్తామని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు, తమ సొంత డబ్బులను కూడా ఖర్చు చేసి ప్రజల ప్రయోజనాల కోసం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రజలు సంపూర్ణంగా తమకు మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల సహకారంతో తమ గెలుపు ఖాయమని తమ విజయం సాధించిన తర్వాత మాసాయిపేట అభివృద్ధి పై పూర్తిస్థాయిలో దృష్టి పెడతామని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో బారి చేరికలు..



**యాదగిరిగుట్టచ మేజర్ న్యూస్ః** గురువారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో రాజాపేట మండలం, పాముకుంట గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం కనకయ్య, మైనార్టీ అధ్యక్షులు %ంఎ% కరీం, నీలం నాగేష్ , దుభాషి రామచందర్, షేక్ శాంద్ పాషా, షేక్ నాసిర్, షేక్ మగ్దూం, షేక్ మదర్, చిన్నం స్వామి కి మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ జెండా ఎగరడం కాయం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్యకు బార్ అసోసియేషన్ ఘన సన్మానం



**వలిగొండ, మేజర్ న్యూస్ః** రామన్నపేట అదనపు కోర్టుకి సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఎంపికై బాధ్యతలు చేపట్టిన వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దంతూరి సత్తయ్య సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.మజీద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హెూదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురు శ్రీనివాస్, ఎండీ. అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా బేగం, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హనుమత్ గాయత్రి మహాయజ్ఞం

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండలంమాంద్ర గ్రామంలో గురువారం నాడు శ్రీ ఆంజనేయ స్వాముల అయ్యప్ప స్వాముల,గురుస్వాములు మల్లెబోయన వెంకటేశ్వర్లు(అద్వాని) గురిజ వీర స్వామి ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులు మణికంఠ చార్యుల ఆద్వర్యంలో కనులవిందుగా జరిగింది. ముందుగా గణపతి పూజ అఖండ దీపారాధన, దీక్ష కంకణంస్వస్తి శ్రీ పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన,శ్రీ ఆంజనేయ స్వామి సిందూర పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, శ్రీ హను ద్గాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారు, అనంతరం అన్న దాతలు బండ శ్రీకాంత్ రెడ్డి దొండ మత్స్యగిరి అన్న ప్రసాద భక్తులకువితరణ చేశారు ఈ కార్య క్రమం లో శ్రీ ఆంజనేయ స్వాములు మల్లె బోయిన లాలూ ప్రసాద్, వనం శివ, స్వామి, సాయి, సహాయ అర్చకులు మూసోజు నవీన్ శర్మ,కొత్తపేట నరసింహచార్యులు, దాతలు బండ అండాలు,పుల్లారెడ్డి,దొండ యాదమ్మ, మల్లయ్య ,మల్లె బోయిన పార్వతమ్మ, సత్తయ్య,అల్తాస్ సత్తమ్మ, పద్మాయ్య, కుమ్మరి కుంట్ల అంజయ్య,అండాల, మల్లె బోయిన లక్ష్మి నర్సింహ్మా యాదమ్మ,భిక్షమయ్య,ప్రజ్ఞా పురం అండాలు, రాములు, మేడి యాదమ్మ రాములు, దండంపల్లి శైలజ మధు,జేరిపోతుల రమేష్, యాళ్ళ పుష్పమ్మ రఘుపతి రెడ్డి,తరాల రామ నర్సు,తరా అర్చన, శ్రీశైలం, మిర్యాల ధనయ్య,చేతరాశి మల్లమ్మ,బిక్షం,చేత రాశిసత్తయ్య, ఆద్దాసు వెంకన్న,గురిజ రాములు,యాట కృష్ణయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** ఈనెల 25 న జరుపుకునే “క్రిస్మస్ పండుగ” ను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి,ఇంచార్జీ మైనా రిటీ అధికారి జయమ్మ కు క్రిస్టియన్ సోదరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సి సి జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాహంగీర్ మాట్లాడుతూ క్రిస్టియన్లు పవిత్రంగా జరుపుకునే “యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ” ను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ పండుగకు అధిక నిధులు మంజూరు చేసి, క్రిస్టియన్ సోదరులకు నాణ్యమైన కానుకలు , బహుమతులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ సి సి అధ్యక్షులు పాస్టర్ జాన్ జహంగీర్, ఆలేరు మండల అధ్యక్షులు రెవరెన్ పీటర్ బాబు, కోశాధికారి చిలుక సుధాకర్, ఎన్ సి సి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఇంజ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 25 మంది పై బైండోవర్



**మునగాల, మేజర్ న్యూస్ :**మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కు చెందిన నాయకులని గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి గొడవలు కొట్లాటలు శాంతి భద్రతలకు ఆగాథం కలిగించకుండా ముందస్తు గా ఇరు వర్గాలకు చెందిన 25 మందిని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎమ్మార్వో సరిత హాజరు పరిచి ఒక్కొక్కరికి ఐదు లక్షల పూచికత్తుపై బైండోవర్ చేయనైనది.ఎలక్షన్ టైం లో గాని ఎలక్షన్ అయిపోయిన తర్వాత గాని ఎలాంటి కొట్లాటలు చేసినా గొడవలు చేసిన ఐదు లక్షల రూపాయలను బైండోవర్ చేయబడును, ఎలక్షన్లు సాఫీగా సామరస్యంగా జరిగే విధంగా అందరు సహకరించగలరని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ అన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలంలో సమ స్యాత్మకమైన గ్రామమైన గడియ గౌరారం గ్రామంలో పర్యటించి గురువారం రాత్రిచింతపల్లి ఎస్ఐ .రామ్మూర్తి గ్రామ ప్రజలతో సమావేశమై ఎన్నికల కోడ్ పై అవగాహన కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూపులో రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాం తాలలో పోలీస్ నిఘా పటిష్టం చేశామని, ప్రజలు పోలీ సులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి ఎవరైనా చట్ట విరుద్ధంగా వ్యవహరిం చినట్లయితే చర్యలు తీసుకోబడతాయి అన్నారు.

## దూప్ సింగ్ నాయక్ నామినేషన్

**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని గుజ్జ వాణి కుంట తండా సర్పంచ్ గా ఏక గ్రీవంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు,తుర్కపల్లి మండల గిరిజన ముద్దు బిడ్డ, గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ను తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గుంటి మల్లేశ్ యాదవ్, కొడారి పరమేష్,ధ్యానబోయిన వెంకటేష్,తదితరులు ఉన్నారు.

# గుట్ట ప్రచార రథం తిరిగి ప్రారంభం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ధర్మ ప్రచార నిమిత్తం భక్తులలో ఆధ్యాత్మిక భావము పెంపొందించే%శే%దుకు, ఆలయ విశిష్టత, ప్రచార నిమిత్తము ఏర్పాటు చేయబడిన దేవస్థాన ప్రచార రథము గత కొంతకాలము రిపేరు లో ఉండి వాడుకలో లేనందున కార్యనిర్వహణాధికారి శ్రీ వెంకట్రావు మరల ప్రచారరథమునకు అన్ని రిపేర్లు చేయించి పూర్తి స్థాయిలో ఆధునీకరించి రాష్ట్ర వ్యాప్తముగా మారుమూల ప్రాంతములలో భక్తుల సౌకర్యార్థము శ్రీ స్వామి వారి కళ్యాణం నిర్వహించి ప్రచారం గావించుటకు ప్రచార రథం సిద్ధం చేయించి నారు. అందులో భాగంగా మొదటగా ఈ డిసెంబర్ మాసం మూడవ, నాలుగవ వారంలో భూపాలపల్లి, నాగర్ కర్నూలు జిల్లాలలో ప్రచార రథము ద్వారా భక్తులకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు అందజేయుచు శ్రీ స్వామి వారి కళ్యాణము అత్యంత వైభవముగా నిర్వహించవలసినదిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయ డం జరిగినది.భూపాలపల్లి లో కళ్యాణమహోత్సవ నిర్వహణకు శ్రీ నవీన్ AEO, నాగర్ కర్నూల్ కళ్యాణ మహోత్సవ నిర్వహణకు జి. రఘు ఎఈవో నోడల్ అధికారులుగా ఏర్పాటుచేసి ఆయా ప్రాంత అధికారులు, ప్రముఖులతో సమన్వయము ఏర్పాటు చేసుకొని వైభవముగా కళ్యాణము నిర్వహించుటకు ఆదేశించియున్నారు. ఇక నుండి దశల వారీగా వివిధ ప్రాంతములకు దేవస్థాన ప్రచార రథమును పంపుచు ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మిక కార్యక్రమములను విస్తృతముగా ప్రచారము గావించవసినదిగా ఆదేశములు జారీ చేసినారు.

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**మునగాల మేజర్ న్యూస్:** పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేర కు ఎస్సై ప్రవీణ్ కుమార్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలీ సు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అను మతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదుచేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డీజే లు ఉపయోగించవద్దు అన్నారు.

## పార్లమెంట్‌లో ఉపాధ్యాయుల టెట్‌పై మాట్లాడిన ఎంపీ చామల



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎస్ టి ఎఫ్ ఐజాతీయ ప్రధాన కార్యదర్శి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదిమూలం వెంకట్ , జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ఉపాధ్యాయులు ఇచ్చిన వినతి పత్రం ఆధారంగా గురువారం పార్లమెంట్ సమావేశంలో ఉపా ధ్యాయుల సమస్యలను సభలో ప్రస్తావించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.లోక్ సభ లో ఆయన మాట్లాడుతూ 2010 ఆగస్టు 23కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం వల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గతంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మార్లు స్పష్టం చేసినట్లు ఆ తేదీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ వర్తించదని చెప్పడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు ఈ పరీక్షకు హాజరు కాలేదని ఇప్పుడు వారికి రెండు సంవత్సరాల లోపు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం, వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అలాగే వేలాది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్ సంక్షోభంలో పడుతుందని సభ దృష్టి కి తీసుకువచ్చారు.కేంద్ర ప్రభుత్వం నియమితులైన ఉపాధ్యాయుల హక్కులను రక్షించడానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆర్.టి యాక్ట్2009 మరియు ఎన్ సి టి ఈ యాక్ట్ 1993 లలో తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.

## శీతాకాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** శీతాకాలంలో జలుబు, జ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యులు డాక్టర్ శివ,జయంత్ లు సూచించారు.గురువారం మండల పరిధి గుండ్ల బావి, పంతంగి గ్రామాల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 240 మంది విద్యా ర్థులకు డాక్టర్ జయంత్,శివ వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు, పద్మ, సువర్ణ, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడబోయిన రాంబాబు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు మేడబోయిన నాగరాజు యాదవ్ పలువురు సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు.పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్ లో సముచిత స్థానం కలిపిస్తామని ఆయన తెలిపారు.

## అవకాశం ఇవ్వండి ..అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్ అభ్యర్థి బొంకూరి సుదర్శన్




**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి ప్రజలు నన్ను సర్పంచిగా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామములోని సమస్యలన్నీ పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బొంకూరి సుదర్శన్ అన్నారు.గురువారం తుం గతుర్తి మండల కేంద్రం లోని కీర్తిశేషులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాస ములో విలేకరుల సమక్షం లో మాట్లాడుతూ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపిస్తే తాను చేయు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను తెలిపినారు.వీధిలైట్లు 30 రోజులలో గ్రామం మొత్తం వేయిస్తాం, త్రాగునీరు సమస్య 100 రోజులలో తీరుస్తా, కోతులను కుక్కలను 100 రోజు ల్లో పట్టిస్తా, గొర్లు మేకలకు ప్రత్యేక అంగడి పెట్టిస్తా, ముఖ్యమైన కూడలిలో హైమాక్స్ లైట్లు వేయిస్తా, మురికి కాలువలు లేని వీధుల్లో మురికి కాలువలు వేయిస్తా, త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో సంకినేని గోవర్ధన్ రావు, మేనేని మాధవరావు, పెద్ద బోయిన అజయ్, రామ్మూర్తి, గంగరాజు ,కట కం వెంకన్న, బత్తుల జలంధర్, పెద్ద బోయిన అజయ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాంబాబు, ఎన్ ఎస్ యు ఐ యూత్ సంఘ నాయకులు కొండరాజు, రామాలయ చైర్మన్ సంజీవ, లింగమల్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ బహుకరణ




**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యుసుఫ్ అధ్యక్షతన గరిడేపల్లి మండలం కోదండరాపురం గ్రామానికి చెం దిన దివ్యాంగుడు ఆకారపు లింగయ్యకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు రాచకొండ విజయలక్ష్మి సౌజన్యంతో ట్రైసైకిల్‌ను బహుకరించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, వాసవి క్లబ్ గవర్నర్,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు రాచకొండ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముందుండి సేవ చేస్తుందన్నారు. సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించేందుకు వారికి అవసరమైన సహకారాన్ని అందించడంలో క్లబ్ ఎల్లప్పు డూ ముందుంటుందని తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు,పూర్వ అధ్యక్షుడు జలకర రామస్వామి,కందిబండ శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు రాచకొండ అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కర్రి సూరిబాబు,మూలగుండ్ల వెంకటరెడ్డి,బాల వెంకటేశ్వర్లు, ఉప్పల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవము

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



గురువారం రోజున కైంకర్యదురందరులు భగవంతుని యందు అపార భక్తిజ్ఞాన వైరాగ్య సంపన్నులైన తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవము సందర్భముగా ఉదయం విశేష తిరుమంజన స్నప్పము ముఖ మండపములో ప్రబంధ సేవాకాలము దివ్య ప్రబంధ అధ్యాపకస్వాములచే నిర్వహింప బడినదిసాయం కాలము స్వామివారి మరియు తిరుమంగైఆళ్వార్ పురవీధి సేవ దివ్య ప్రబంధసేవాకాలము రాత్రి నివేదన తీర్థప్రసాద గోష్టి తో ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవము పరిసమాప్తి జరిగింది.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**నూతనకల్,మేజర్ న్యూస్:** ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డ్ సభ్యుల అభ్యర్థులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలు నిర్వహించుకోవాలని , ఎన్నికల నియమాలని ఉల్లంఘించినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయం లో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో అనవసరంగా చిన్నచిన్న తగాదాలు జరిగినా, వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఇప్పటికే ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం ,డబ్బు, మద్యం, బహుమతులను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని తెలిపారు.ప్రచారం సమయంలో అనుమతులు మేరకే మైక్ సెట్లను,వాహనాలను ఉపయోగించాలని,సోషల్ మీడియాలో ఉద్రిక్తత కలిగించే పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు.గ్రామాలలో సమావేశాలు పెట్టాలన్న, పాద



యాత్రలు చేయాలన్న ముందస్తుగా అధికారుల అనుమతులు తప్పనిసరి అని అన్నారు.జిల్లాలో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేయవలసిన ఖర్చులను ఎక్స్పెండిచర్ అధికారి వివరించారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంగా వాహనాలు కానీ,వ్యక్తులు కానీ ఉండే విధంగా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగరాజు,ఎక్స్పెండిచర్ అధికారి, వివిధ పార్టీల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## 3 గ్రామ పంచాయతీలకు ఉపసర్పంచ్‌లు ఎన్నిక



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** మండలంలోని సర్పంచ్లుగా ఏకగ్రీవం అయిన కోక్యా నాయక్ తండ , సిద్ధి సముద్రం , రాజ నాయక్ తండా గ్రామ పంచాయతి లకు నేడు స్టేజ్ 2 అధికారుల ఆధ్వర్యంలో గ్రామ ఉప సర్పంచి ఎన్నికలు నిర్వహించారు. ఆ గ్రామాల ఏకగ్రీవ సర్పంచ్ లు వార్డ్ సభ్యులు పాల్గొని మెజారిటీ సభ్యులు చేతులెత్తడం ద్వారా కోక్యా నాయక్ తండా ఉప సర్పంచ్ గా గుగులోతు సురేందర్, రాజా నాయక్ తండా ఉప సర్పంచ్ గా మాలోత్ మోహన్, సిద్దిసముద్రం తండా ఉపసర్పంచ్ గా దారావత్ బాలు లను ఎన్నుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో స్టేజ్ 2 అధికారులు కె.మల్లయ్య , పి.మల్లయ్య , శ్రీశైలం , గ్రామ కార్యదర్శులు నాగలక్ష్మి , కిరణ్ , బాబు లాల్ తదితరులు పాల్గొన్నారు.

## దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఇంటింటి ప్రచారం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ పార్టీ నుండి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ను పార్టీ బలపరిచిన వార్డు సభ్యులకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పార్టీ గుర్తులను ప్రజలకు చూపిస్తూ కెసిఆర్ హయంలోనే బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి వర్గానికి అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో రాష్ట్రంలో గందరగోళం సృష్టించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు, అవగాహన లేని రాష్ట్రం ఆదోగతి పాలు అయిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ బోయిన రాంబాబు యాదవ్, దుబ్బ రవికుమార్, వడ్డేపల్లి నాగరాజ్, బాజ హేమంత్, మాజీ సర్పంచ్ స్రవంతి, కొమ్మన బోయిన పరమేష్ యాదవ్, బొబ్బలి మల్లేష్ యాదవ్, చిట్యాల రవిచంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్నేనిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తా



**రామన్నపేట,మేజర్ న్యూస్:** సర్నేనిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. జిపి పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి




**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** ఈనెల 7 నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై స్పందించి సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు ముఖ్యమంత్రి కి లెటర్ ద్వారా విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జనరల్ సెక్రటరీ నరేంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసే విషయంలోనూ పార్ట్ టైం అధ్యాపకులకి ప్రతి పీరియడ్ కి ఇస్తున్న రెమ్యూనరేషన్ ని 1500 రూపాయలకు పెంచే విషయంలో ముఖ్యమంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా సానుకూలమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేసినారు. అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 713 మంది పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసినా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా నెలకి 50వేల రూపాయల వేతనం ఇచ్చినా సంవత్సరానికి ప్రభుత్వంపై కేవలం 6 నుండి 9 కోట్ల రూపాయల అదనపు భారం మాత్రమే పడుతుంది కాబట్టి అధ్యాపకుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలమైన నిర్ణయం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్, పైండ్ల కిరణ్, వెన్నంపల్లి విజయకుమార్, తాళ్లపల్లి సంజీవ్, బూర శ్రీధర్, సదానందం, నివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** భవాని యూత్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని బీజేపీ మాజీ కూర కమిటీ అధ్యక్షుడు ఉడుగు వెంకటేశం గౌడ్ పేర్కొన్నారు.గురువారం పట్టణ కేంద్రంలోని పాలకూర మంజుల 13వ వర్ధంతిని పురస్కరించుకొని భవాని యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు బ్రెడ్ లో చాక్లెట్లు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్, అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మారుపాక శ్రీశైలం గౌడ్, చింతల తిరుమల్,కోక వినోద్, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని ఇసుకబావిగూడెం, తోపుచర్ల, సిత్యాతండ గ్రామపంచాయతీ లలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తంగిళ్ళ లలిత సీతారాం రెడ్డి, నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్, రాయారపు ఉమారాణి వెంకన్న, పలు వార్డులలో టిఆర్ఎస్ నాయకులు పాలుట్ల బాబయ్య నిమ్మల నవీన్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్ , లతోపాటు తమమద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు లలిత, నన్నేబోయిన పార్వతమ్మ, రాయరపు ఉమారాణి, మాట్లాడు తూ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాలలోకి వచ్చిన తమను గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలన లో గ్రామాలలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేం దుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## అంగరంగ వైభవంగా స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గురువారం స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచ్చిత స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్ప అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులపండుగగా తిలకించారు గురువారం కూడా పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన తోట సత్తిరెడ్డి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలవేళ మిర్యాలగూడ నియోజకవర్గంమాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది.కాంగ్రెస్ పార్టీ ద్వందనీతి, ఎమ్మెల్యే ఒంటెద్దు పోకోడకు విసుగు చెందిన కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు తోట సత్తిరెడ్డి వందమంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి కి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పాములపాడుగ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి అధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు మాట్లాడుతూ ఈ నెల 14 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో బారాస బలపరచిన అభ్యర్థి చింతకాయల సైదులు యాదవ్ గెలుపును కోరుతూ 100 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టిలోచేరడంశుభపరిణామంఅన్నారు.10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి సాధించాయన్నారు . కేసీఆర్ హయాంలో ప్రభుత్వ ఫలాలు అందిపుచ్చుకున్న లబ్ధిదారులే బారాస బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సైదులు యాదవ్ ను గెలిపిస్తారన్నారు.ఈకార్యక్రమములో బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ సర్పంచ్ లు యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, చింతచెర్ల జానయ్య, సర్పంచ్ అభ్యర్థి చింతకాయల సైదులు యాదవ్, వేముల సందీప్, తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతికి కారకులైన ఎస్ఐ, సిఐలను సస్పెండ్ చేయాలి



**చిలుకూరు, మేజర్ న్యూస్‌:** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముందు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ, లు మాట్లాడుతూ కర్ల రాజేష్ పై ఏ ఫిర్యాదు లేకుండా అకారణంగా నాలుగో తారీఖున అదుపులోకి తీసుకొని ఎనిమిదో తారీకు వరకు ఉదయం చిలుకూరు స్టేషన్ లో రాత్రి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇల్లీగల్ కస్టడీలో తనపై పిటిషన్ లేకుండా ఉంచి చిత్రహింసలకు గురిచేసి, చావుకు కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సిఐ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సర్వీసు నుండి రిమూవ్ చేసి కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల తరఫున వేలాది మందితో ఈనెల 10న జరిగే కర్ల రాజేష్, సంతాప సభ, ర్యాలీకి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధికార ప్రతినిధి మల్లెపంగు ఉపేందర్ మాదిగ, మైనార్టీ నాయకులు షేక్ మౌలానా, వడ్డేపల్లి రామకృష్ణ మాదిగ, కందుకూరి ఎల్లయ్య మాదిగ, వడ్డేపల్లి వీరబాబు మాదిగ, కందుకూరి సైదులు మాదిగ, కందుకూరి శివాజీ మాదిగ, మల్లెపంగు నరసయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల లక్ష్మమ్మకు నివాళులు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో గురువారము మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి మాడుగుల లక్ష్మమ్మ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఉమా మాధవరెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పి చైర్మన్లు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, అందెల లింగం యాదవ్, మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,నాయకులు తడక వెంకటేశ్వర్లు, పాక మల్లేష్ యాదవ్, పాటి సుధాకర్ రెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, మన్నె పద్మా రెడ్డి,ఆర్ల లింగస్వామి యాదవ్, ఫకీరు నర్సిరెడ్డి, ఫకీరు సుధాకర్ రెడ్డి, కందాడి యాదిరెడ్డి, మల్లారెడ్డి, మచ్చ నరసింహ ,మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల వ్యయ ఖాతా నిర్వహణపై అవగాహన సదస్సు



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఎన్నికల వ్యయ ఖాతా నిర్వహణ మరియు ప్రవర్తన నియమావళిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డు సభ్య అభ్యర్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం.శ్రీనివాస్ అభ్యర్థులకు ఎన్నికల వ్యయాల నిర్వహణపై విస్తృతంగా సూచనలు చేశారు.ప్రతి రూపాయి ఖర్చుకు రికార్డు తప్పనిసరిగా నమోదు చేయడం,నిర్ణీత ఫార్మాట్లలో రోజువారీ ఖర్చు వివరాలు సమర్పించడం,అనుమతించిన పరిమితిని మించకుండా ఖర్చులను నియంత్రించడం వంటి అంశాలను వివరించారు.అదేవిధంగా,ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులుఎన్ .శ్రీనివాస్రెడ్డి, తహశీల్దార్,వి.ఆంజనేయులు,ఎంపీఓ ఎం.అనురాధ పాల్గొని అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ,అనుసరించవలసిన నిబంధనలపై మరిన్ని వివరాలు అందించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రానికి చెందిన నకిరెకంటి తిరుపమ్మ అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందగా శెట్టిపాలెం గ్రామానికి చెందిన అవిరెండ్ల వెంకటేష్ ఆకస్మికం గా మృతి చెందడం జరిగింది.అదేవిధంగా మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కోల లింగమ్మ వృద్దాప్యంలో మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ మృతుల కుటుంబ సభ్యులను కలిసిపరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పెద్దపంగా సైదులు,దైద జాన్సన్, యర్రమళ్ళ దినేష్,బోయ సైదులు, వీరస్వామి, నక్క నాగరాజు, శ్రీధర్,రాము, రేగూరి రాము,శేఖర్,చంటి, కోడిరెక్క ఫకిరయ్య, కోల పాపయ్య, చంద్రయ్య,పుట్టల శ్రీను, పెదమాం వినోద్, మాతంగి విజయ్, దైద రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలి



**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్‌:** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హుజూర్నగర్ నందు గత సంవత్సరం పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన పారితోషక చెక్కులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ మండల నోడల అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన ఈ పారితోషక చెక్కులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ చెక్కులను ఇచ్చినటువంటి నెల్లి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని చదువులోనే కాకుండా అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాలని తెలియజేశారు ఇదే సందర్భంలో ఇంగ్లీష్ లాంగ్వేజెస్ వారు నిర్వహించిన మండల స్థాయి విజేతలకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోసిఆర్పి సైదులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ జట్టుకు బీబీనగర్ యువకులు ఎంపిక





**బీబీనగర్,మేజర్,న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఆదివారం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామం లో నిర్వహించిన జూనియర్ బాలుర జిల్లా జట్టు ఎంపిక ట్రయల్స్ లో బీబీనగర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు అంబటి అర్జున్,టి.శివ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లా జట్టులో స్థానం దక్కించుకు న్నారు .జిల్లా వ్యాప్తంగా 100 మందికి పైగా క్రీడాకారులు హాజరైన ఈ ఎంపి కల్లో అంబటి అర్జున్, శివ తమ రైడింగ్, డిఫెన్స్ నైపుణ్యాలతో మెరిసి సెలెక్టర్ ల దృష్టిని ఆకర్షించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5 నుంచి 7 వరకు మహబూబ్ నగర్ జిలాల్లో జరిగే 31 జిల్లాల 51వ రాష్ట్రస్థాయి జూనియర్ బ లుర కబడ్డీ పోటీలలో యాదాద్రి భువనగిరి తరఫున ప్రాతినిధ్యం వహించను న్నారు అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య (రిటైర్డ్ పి. డి) వెల్లడించారు.అర్జున్ శివ ప్రతిభను తీర్చిదిద్దడంలో కోచ్ రాము యాదవ్ కీలక పాత్ర పోషించినందుకు గ్రామ ప్రజలు,యువత ఆయన ను అభినందించారు. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో అర్జున్,శివ మరింత శ్రేష్ఠ ప్రతిభ కనబర్చి,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం



**రామన్నపేట, మేజర్ న్యూస్ :**అవ్వానేను యువకుడ్ని సర్పం చ్ గా మన గ్రామంలో పోటీ చేస్తున్న నీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించు అని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్ ప్రచారంలో భాగంగా ఓ వృద్ధురాలిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బుధవారం నాడు 8,9, 10 వార్డులలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మంచినీటి సమస్య, పారిశుధ్యం, వీధిలైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారంచుడతానని అన్నారు.మండలంలో అన్నిగ్రామ పం చాయతీలలో కెల్లా ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి నాకు ఓటేయాలని కోరారు.

# మిషన్ వాత్సల్య పథకం సమావేశం

**హాలియా, మేజర్ న్యూస్.** హాలియా పురపాలక సంఘం కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం అమల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయం సమావేశం చేయడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ యొక్క బాధ్యతలు తెలియజేస్తూ ప్రధానంగా శిశు విక్రయాలు. బాల్యవివాహాలు .అక్రమ దత్తత బాలలపై లైంగిక వేధింపులు. జరగకుండా కృషి చేయాలని బాలల సమస్యలపై చర్చించి అట్టి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు బాలలపై లైంగిక వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,పోలీస్ 100 ,కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, తదుపరి తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరముల లోపు బాలలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్షిప్ ద్వారా ప్రతినెల రూపాయలు 4000 ఆర్థిక సహాయం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది ,అలాగే పిల్లలేని దంపతులు ఐసిడి ఎస్ కార్యాలయం ద్వారా అప్లికేషన్ పెట్టుకొని పిల్లలను దత్తత తీసుకోవచ్చని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి , ఎ సి డి పి ఓ సువర్ణ , సూపర్వైజర్ రమాదేవి, డిసిపిఓ గణేష్ , ఎల్ సి పి ఓ వెంకన్న , డి సి పి యు మహేష్, రమణి, టిఎం.సి పద్మ , వార్డు ఆఫీసర్స్, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారికి నివాళులు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పొడిచేడు ముద్దుబిడ్డ తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 15 వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం పొడిచాడులో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ జిల్లా జనరల్ సెక్రెటరీ పేరబోయిన వీరయ్య శ్రీకాంతాచారి వర్ధంతిలో శ్రీకాంత్ చారి తల్లి కాసోజు శంకరమ్మ తో కలిసి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఆమరుడు శ్రీకాంతాచారి ఆశయాసలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ తన త్యాగం వృధా కాకూడదని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, జింకల భాస్కర్, కృష్ణయ్య, రాజు , శ్రీకాంత్ ఆచారి అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అభ్యర్థులు పాటించాలి



తిరుమలగిరి. మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నియమావళి పై అభ్యర్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఎన్నికల విధానం,అభ్యర్థుల ఖర్చు చేయాల్సిన పరిమితులు, ఆదర్శ ప్రవర్తనా నియమావళి తదితర అంశాలను అధికారులు వివరించారు. పారదర్శకంగా ఎన్నికలు జరపాల్సిన అవసరాన్ని రిటర్నింగ్ అధికారులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్ రమేష్,ఎంపీడీవో లాజర్, తహశీల్దార్ బి హరిప్రసాద్, మాస్టర్ ట్రైనర్స్ అశోక్ రెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణ రెడ్డి,సిఐ నాగేశ్వరరావు,ఎస్ఐ వెంకట్ రెడ్డి ఎన్నికల సిబ్బంది,అభ్యర్థులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీలో చేరిక




**త్రిపురారం, మేజర్న్యూస్:** ధర్మసమాజ్ పార్టీ త్రిపురారం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ నరేష్ ఆధ్వర్యంలో బొర్రాయపాలెం గ్రామానికి చెందిన నందిపాటి రాకేష్ పార్టీలో చేరడం జరిగింది.. బొర్రాయపాలెం గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన నందిపాటి రాకేష్ ను బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ బలపరుస్తున్నట్టు అధ్యక్షులు జొన్నలగడ్డ నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ, జేఏసీ నల్గొండ జిల్లా నాయకులు సతీష్ గౌడ్,ధర్మ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నెపాక శ్రీకాంత్, బాష్పాక శేఖర్, నల్గొండ జిల్లా నాయకులు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి దండు వెంకటరమణ ప్రచారం



మునుగోడు, మేజర్ న్యూస్:పదవి కోసం కాదు మీ సేవ కోసం ముందుకు వచ్చాననీ మండలంలోని కోరటికల్ గ్రామం సిపిఐ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి దండు వెంకటరమణ ప్రజల ఆశీర్వాదాన్ని కోరారు. గురువారం ఆయన ఇంటింటి ప్రచారంలో సిపిఐ శ్రేణులతో కలసి తమ బ్యాట్ గుర్తును చూపిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి కోసం తన సేవలను అంకితం చేస్తానని వాగ్దానం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పార్దర్శక పాలన, ప్రతి ఇంటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ర్యాలీలు,బహిరంగ సభలకు అనుమతి తప్పనిసరి




**చిలుకూరు మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, చిలుకూరు మండల ప్రజలు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, పెడితే కఠిన చర్యలు తప్పవని చిలుకూరు ఎస్ ఐ సురేష్ రెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. వాట్సాప్, ఫేస్ బుక్ వంటి వేదికల్లో ఒక వర్గాన్ని మరొక వర్గంపై రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే వ్యక్తులతో పాటు, గ్రూప్ అడ్మిన్ లపై కూడా చర్యలు తీసుకుంటామని, మండలంలో శాంతి భద్రతల దృష్ట్యా ఈనెల 31వరకు పోలీస్ యాక్ట్30 అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగుడి ఉండే విధంగా జన సమూహం చేయటం, ప్రజాజీవనానికి , ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,నిషేధమని ఆయన తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే చర్యలు తప్పవని, తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** అవకాశం ఇవ్వండి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాననిగుండ్లోరి గూడెం బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జంగిలి సునీత సాంబయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం ముందుకు వచ్చానన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బరిలో దిగాననీ తెలిపారు. గత కొంత కాలంగా తన భర్త గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందుకు ఆశీర్వదించి, తన గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమ పథకాల అమలును అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు



అడవిదేవులపచల్లి మేజర్ న్యూస్: రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, మెసేజ్ లు పెట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుని అడవి దేవులపల్లి మండల ప్రజలకు ఎటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, మెసేజ్ లు పెట్టిన చట్టపరమైన చర్య తీసుకుని కేసులు నమోదు చేస్తామనిఅడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ అన్నారు. . పోలీస్ తరుపున అన్ని సోషల్ మీడియా గ్రూప్ లను అనగా వాట్స్ అప్,పేస్బుక్ వంటివి క్షుణ్ణంగా పరిశీలిస్తునామనిర్ అన్నారు. కావున యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా ఉండాలని అన్నారు.

## గోమాతకు మంత్రి ప్రత్యేక పూజలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని సాయి బాబా సన్నిధిలో శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి .వెంకట రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా గోశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి అన్నారు. చింతపల్లి సాయి సన్నిధి చైర్మన్ మంచి కంటి.ధనుంజయ గుప్తా, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి .నిరంజన్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, వెంకటయ్య , కృష్ణయ్య ,పుల్లారెడ్డి, శ్రీనివాస్ , మాజీ. సర్పంచ్ .ముచ్చర్ల.గిరి , గోవింద్. గిరి, చింతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి భక్తులు తదితరులు ఉన్నారు.

## దూడల ఉప్పలయ్యకు పరామర్శ

**ఆలేరు,మేజర్ న్యూస్:** జనగామ లో వారం రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడిన టంగుటూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ నివాసి దూడల ఉప్పలయ్యను సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,జిల్లా నాయకులు కల్లెపు అడివయ్య,టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ప్రగతిశీల యువజన సంఘం నాయకులు యెలగందుల సిద్దులు,కల్లెపు మధుసూదన్ తదితరులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,ధైర్యం చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.